

# సాక్ష్యం

'వారాహి'

"సైలెన్స్!"

ఫ్లోరంతా నిశ్శబ్దమై పోయింది.

కెమెరాలోంచి మాత్రం సన్నగా 'క్రిర్రు'మనే శబ్దం వినిపిస్తూంది.

పెచ్చు లూడిపోయిన గోడలతో, పెంకు లూడిపోయిన ఇంటి పైకప్పుతో దారిద్ర్యానికి ప్రతిరూపంగా నిలబడి ఉన్న ఆ పెంకుటింటి వాకిట నిలబడి ఉన్నాడు ఒక ఆజానుబాహుడు. అతని మొహంలో దర్పం, కళ్లలో క్రౌర్యం, మాటలో అధికారం. వాడు విలన్ తాలూకు మనిషి... బయటినుంచి

నానా హంగామా చేస్తున్నాడు, ఆ ఇంటి యజమాని బకాయిపడ్డ బాకీలని వసూలు చేయడానికి.

లోపలనుంచి తడబడుతూ, దైన్యంతో వంగిపోయి, చిరిగిపోయిన లాల్చీలో, మాసికలేసిన ధోవతితో, మాసిన తలతో, గెడ్డంతో గుమ్మం దాటి వచ్చాడు ఆ మధ్యతరగతి కుటుంబ యజమాని. వణుకుతున్న చేతులెత్తి నమస్కరించాడు. వణుకుతున్న గొంతుకతో ప్రతిమలాడుతున్నాడు.

అతని నటన — కాదు, అతనే... అక్కడున్న వాళ్ల అందరి గుండెల్ని పిండి నీటిని కళ్లద్వారా కక్కిస్తున్నాడు తన మాటలతో, చేతలతో.

డైలాగు లయిపోయినాయి.

అయిపోయికూడా అర నిమిషం దాటిపోయింది.

నిశ్శబ్దం మాత్రం ఇంకా తాండవిస్తోంది.

ఆ అరనిమిషం తరవాత ఈ లోకంలోకి ఊడిపడ్డాడు ఆ నటుడు. చుట్టూ మూగబోయి ప్రతిమల్లా ఉండిపోయిన మనుషుల్ని చూసి ఆశ్చర్యపోయాడు. ఇంకా తిరుగుతూన్న కెమెరాని చూసి ఆశ్చర్యపోయాడు. ఇంకా తిరగని పంకాలని చూసి ఆశ్చర్యపోయాడు.

అతను అలా మామూలు మనిషి అయిపోయిన కాస్సేపటికి ఎవరో కుదిపి పట్టు అదిరిపడి లేచాడు డైరెక్టరు.

"కట్! కట్! కట్!" అని అరిచాడు వెంటనే. అతని కళ్లలో నిలిచిన నీరు జారి గుండెలమీద పడి పిల్కులాల్చీని తడిపీ తడపక జారుకుంది.

కెమెరామాన్ తుళ్లిపడి ఆదరా బాదరా ఆఫ్ చేశాడు కెమెరాని.

మళ్లీ కలకలం రేగి మామూలుగా తయారయింది ఫ్లోరు.

అందరూ కళ్లు తుడుచుకుంటున్నారు.

కొందరు అతణ్ణి—ఆ మహానటుణ్ణి—వేనోళ్ల పొగడుతున్నారు. డైరెక్టరు ఆప్యాయంగా కౌగలించుకున్నారు అతణ్ణి.

(ఆ తరవాత ఆ చిత్రం విడుదలయిన తరవాత ప్రేక్షకులందరూ ఆ నటనని చూస్తూ కార్చిన కన్నీరే గనక ఏకధాటిగా కారి ఉంటే కుంభవృష్టి సృష్టి అయి ఉండేది.)

కానీ...

ఆ నాడు అలా ఆ మహానటుడు, చిత్రసీమకి ఏకచ్ఛత్రాధిపతి అయిన రాంబాబు అలా నటిస్తుంటే ఆ ఫ్లోరులోని ప్రతి ప్రాణీ కన్నీరు మున్నీరుగా కారుస్తూ ఉన్నా పైన ఒంటిగా కుంటి

> అతని నటనను చూసి, మధ్యతరగతి మనిషి బాధలు కన్నీరుగా ప్రవహిస్తూంటే చూసి అందరూ కన్నీరు పెట్టారు అయితే ఒక్క వ్యక్తి మాత్రం కన్నీరు పెట్టలేదు. కారణం— ఆ నటునిలోని నటనలో దాగి ఉన్న నిజం తెలిసి ఉండడమే నేమో!...

వెలుగులు వెలుగుతున్న ఆ 'బేబీ'ని ఫోకస్ చేస్తున్న ఆ లైట్‌బాయ్ మాత్రం కంట తడి పెట్టలేదు.

పొడిగానే ఉండిపోయినాయి అతని నేత్రాలు.

* * *

కృష్ణమూర్తికి రాంబాబు చిరకాల స్నేహితుడు.

రాంబాబు తనకి ఎలా పరిచయమయ్యాడో అతనికి బాగా గుర్తు. రాంబాబుకి మాత్రం బాగా గుర్తు చేసుకుంటే తప్ప ఆ జ్ఞాపకాలు లీలగా అయినా గుర్తుకు రావు.

రాంబాబు ఎన్నో ఆశలతో పట్నం చేరిన అనామకుడు.

పార్కులో కూర్చుని ఆలోచిస్తున్న కృష్ణమూర్తి దగ్గిరికి వచ్చి యాచించిన యాచకుడు.

మనస్సులో రేగే ఎన్నో ఊహాలకి రూపం కల్పించడానికి ప్రయత్నిస్తూన్న కృష్ణమూర్తి భావాలకి అలా అడ్డు తగిలాడు రాంబాబు.

అతణ్ణి ఎగా దిగా చూశాడు కృష్ణమూర్తి. ఇంచుమించు తన వయస్సే అనిపించింది అతనికి.

పే రడిగాడు.

"రాజారావ్."

చదు వడిగాడు.

"ఇంటర్మీడియట్."

ఊ రడిగాడు.

"... జిల్లా."

"ఉద్యోగం చేస్తావా?"

"ఊఁ" అన్నాడు రాజారావ్.

కృష్ణమూర్తి రాజారావ్‌ని వెంట బెట్టుకుని ఇల్లు చేరాడు. అన్నం పెట్టి ఆ రాత్రికి ఇంట్లోనే పడుకోనిచ్చాడు.

ఓడలకి సరుకుల నెత్తించే కంపెనీలో కృష్ణమూర్తికి ఉద్యోగం. అంతకు ముందు రెండు మూడు కంపెనీలు మారాడు. అందుకు కారణం — అతని వ్రాతలు.

కృష్ణమూర్తికి గొప్ప రచయితగా గుర్తింపు లేకపోయినా అతని చుట్టూ ఉన్న చిన్న ప్రపంచానికి మాత్రం అతను గొప్పగా వ్రాసే రచయిత. అతనిని కమ్యూనిస్టు భావాలున్న భయంతోనూ, మరికొన్ని కారణాంతరాల వల్లనూ అతనికి ఉద్యోగాలు నిలిచేవి కావు. తరవాత ఒక మిత్రుని ప్రోద్బలంతో మారు పేరుతో వ్రాస్తున్నాడు ఇప్పుడు. అదీ వీలయినంత గుట్టుగానే సాగిస్తున్నాడు. పైగా అతను ఇప్పుడు పని చేస్తున్న కంపెనీ యజమానులు మలయాళీలు కావడంతో ఇబ్బంది అట్టే లేదని అతను అభిప్రాయపడ్డాడు.

రాజారావ్‌కూడా అతని మాటల్లో వ్యక్తీకరించిన భావాలు కృష్ణమూర్తికి నచ్చడంతో అతణ్ణి తన గూటిపక్షిగానే చేర్చుకోవడానికి ఇచ్ఛగించాడు కృష్ణమూర్తి. తన వెంట ఆఫీసుకి తీసుకెళ్లి శాయశక్తులా ప్రయత్నించాడు ఉద్యోగం ఇప్పించడం కోసం.

కంపెనీయజమానులకి మనిషి అవసరం ఉన్నా ముందు ఏవేవో కుంటిసాకులు చూపారు. ఖర్చులు చూపారు. కానీ తుదకు వాళ్లకి కృష్ణమూర్తిమీద ఉన్న అభిమానం కొద్దీ రాజారావ్‌కి ఉద్యోగం దొరికింది. అంతేకాదు, రాజారావ్ ఉద్యోగం కోసం మరో మూడు సంవత్సరాల వరకూ తన ఇంక్రిమెంటుని కృష్ణమూర్తి త్యాగం చేశాడన్న సంగతి చూచాయగా తెలిసినా గట్టిగా పట్టించుకోలేదు రాజారావ్. తెలియనట్టే ఉండిపోయాడు. పైపెచ్చు తనకి ఇప్పించిన ఉద్యోగం చిన్నదని సణిగాడు. కూలీలతో కూలీగా కలవడం అతనికి చిన్నతన మనిపించిందని తెలుసుకున్న కృష్ణమూర్తి ఆశ్చర్యపోయాడు.

కానీ డిగ్నిటీ ఆఫ్ లేబర్‌ని గురించి లెక్చర్లిచ్చే రాంబాబూ వెంటనే సర్దేసుకున్నాడు— "అహ్హ... అదేమీ లేదు" అని.

పైకి అలా అనగలిగాడే గానీ, లోలోపల మాత్రం తనకన్నా కృష్ణమూర్తి పైమెట్టులో ఉన్నాడన్నది రాజారావ్‌కు కన్ను కుట్టుతూనే ఉంది.

రోజులు చకచకా పోగిపోతున్నాయి.

తోడు దొరికేసరికి కృష్ణమూర్తి రచనలు వేగంగా సాగాయి. అతని వ్రాతప్రతులు అన్నింటికీ రాజారామే మేలుప్రతుల్ని తయారు చేసేవాడు. కొన్నాళ్లకి కృష్ణమూర్తి మారుపేరు మారుమోగిపోసాగింది.

రాజారావ్ తనకు తానై ఓ సారి కృష్ణమూర్తి వ్రాసిన నాటికని తమ కంపెనీ కార్మికుల చేత రేడియోలో వేయించాడు.

ఆ నాటికలోని భావాలు తెలుసుకున్న కంపెనీ యజమానులకి కొంత కలవరపాటు నిజంగానే కలిగింది. ఆ భావాలకి మూల పోసినది కృష్ణమూర్తి అని తెలుసుకుని ముందు కొంత నివ్వెరపోయినా అతణ్ణి ఓ కంట కనిపెట్టి ఉండాలని నిర్ణయించుకున్నారు.

(తరువాయి 39 వ పేజీలో)



# పూజ్యం

( 35 వ పేజీ తరువాయి )

అందుకు తోడుగా కార్మికుల సందర్భి తన మాటలతో ఆకట్టుకోగలిగి ఒక సంఘాన్ని నెలకొల్ప గలిగాడు రాజారావ్. దానికి కృష్ణమూర్తిని అధ్యక్షుణ్ణి చేశాడు. మరొక రెవరో నిర్వాహకులు. సూత్రధారి మాత్రం రాజారావ్.

కొన్నాళ్లకి ఒక సమ్మె జరిపి కంపెనీ యజమానులని ఝళిపించింది ఆ సంఘం.

కంపెనీలో ఇలా పరిస్థితులు విషమించ డానికి కారణం కృష్ణమూర్తేనన్న విష బీజం మొలకెత్తింది యజమానుల హృదయాల్లో.

మరిన్ని పరిస్థితులు విషమించేసరికి— క్షమించండి, ఇలా విషమించిన పరిస్థితుల నన్నింటినీ ఏకరువు పెట్టుకు పోవడంకన్నా ఏకంగా ఫలితాన్ని చెప్పేయ డం ఉచితం; ముఖ్యంకూడాను.

కృష్ణమూర్తికి ఉద్యోగం ఊడింది.
'మంచి' కృష్ణమూర్తికి 'చెడు' రోజులు దాపురించాయి.

కడుపు చేతబట్టుకుని ఊరు వదిలింది కృష్ణమూర్తి కాపురం.

* * *

మాటలకి, చేతలకి సంబంధం లేని రాజారావ్ మాత్రం తన జీవితమార్గాన్ని అనుకున్నట్టుగా రూపొందించుకో సాగాడు చాకచక్యంగా.

పైకొకటిగా, లోనొకటిగా నటించ గలిగిన సహజమైన తన నటనకి మెరుగులు దిద్దుకోసాగాడు.

కొంతకాలానికి ఏ కారణం చేత తను ఊరు వదిలి పరారీ అయి పట్నం చేరాడో ఆ ఆశని సఫలీకృతం చేసుకో గలిగాడు.

'చెడు' రాజారావ్‌కి 'మంచి' రోజులు కలిసి వచ్చాయి.

రాజారావ్ సినీజగత్తులోకి అడుగు పెట్టిన వేళ శుభముహూర్తం.

'రాంబాబు'గా పేరు మార్చుకున్న వేళ స్వర్ణమయం.

అంచెలంచెలుగా అతని సినిమా జీవితం, నటన పరాకాష్ఠ నందుకున్నాయి.

అనతికాలంలోనే అక్కడ మకుటం లేని మహారాజుగా వెలిశాడు.

ఇప్పు డతనికి అవసరానికి మించిన బంగళాలు, కార్లు, తోటలు, ఆస్తి పాస్తులు.

• • •

ఒకనాడు స్నేహితుని ఉచ్ఛస్థితిని తెలుసుకుని చూచి ఆనందించడానికీ, కుచేలునిలా నమస్కరించి చేయి చాచ డానికీ కుటుంబ సమేతంగా మళ్లీ పట్నం చేరుకున్నాడు కృష్ణమూర్తి.

ఇప్పు డతను కొత్త కృష్ణమూర్తి. ఆకలి తప్ప అతనికి ఏ కో భావం తెలియదు. అదికూడా తన ఆకలిని గురించి తెలియదు. తనని నమ్ముకున్న వాళ్ల ఆకలి మాత్రమే అతణ్ణి కొరుక్కు తింటుంది. ఆ ఒక్క భావం మాత్రం కదిలే హృదయంలో కథ లెలా పుడతాయి? అందుకే అతనిలోని రచయిత శవం అయ్యాడు. మనిషి జీవచ్ఛవం అయ్యాడు.

సహృదయుడైన ఒక లైట్‌బాయ్ ఆదరణతో స్టూడియో ఆవరణలోకి ప్రవేశించగలిగిన కృష్ణమూర్తికి అంత దూరంలో అనుచరులతో రాజారావ్ కనిపించడంతో గబగబా నడిచాడు కృష్ణమూర్తి.

"రాజారావ్!"

కాడిలాక్ కారులోకి అడుగు పెట్ట బోతున్న రాంబాబు ఉలిక్కిపడి వెనక్కి చూశాడు.

"రాజారావ్!" తన పాత పేరు అతనికే రోత పేరుగా తోచింది.

పైగా అలా పిలిచిన ఆ వ్యక్తి మరింత రోతగా కనిపిస్తున్నాడు.

చిరిగిన లాల్చీ. మాసికల ధోవతి. మాసిన గెడ్డం.

రాంబాబుతో బాటు అతని చుట్టూ ఉన్న సిల్కుమనుషులుకూడా ఆశ్చర్య పోయారు.

వెంటనే ఆశ్చర్యంలోంచి తేరుకోవ డానికి ఏ ప్రయత్నం చేయకుండా పక్కవారిని ప్రశ్నించాడు రాంబాబు.

"ఎవరు. . . ఇతను?"

"నేను. . . నేను. . . నా పేరు కృష్ణమూర్తి, రాజారావ్!" కృష్ణమూర్తి అప్రయత్నంగా నమస్కరించాడు.

"ఏం కావాలి?"

రాంబాబు కర్కశమైన ప్రశ్న విన్న కృష్ణమూర్తి కడుపు తరుక్కుపోయింది.

జీవితాన్ని అర్థం చేసుకోగలిగిన కృష్ణమూర్తి ఆ పరిస్థితుల్ని అర్థం చేసుకోలేడా?

"ఏదేనా. . ."

రాంబాబు మెరిసిపోతున్న టెరిలీను పాంటుజేబులోంచి మూడు పదుల కాగితా లని పక్కవానికి తీసి ఇచ్చి కృష్ణమూర్తికి ఇవ్వమని సైగ చేసి కాడిలాక్ లోకి దూకేశాడు.

కృష్ణమూర్తి చేయి చాచలేదు.

అలా అతను నిరాకరించడంతో ఆ మూడు పదుల్ని తన లాల్చీ జేబులోకి

# శ్రీరంగాపురం హనుమదాలయం



శ్రీరంగాపురం నిజామాబాద్ పట్టణా నికి మూడు మైళ్ల దూరంలో ఉన్నది. దీనిని సారంగపుర మని పిలుస్తారు. శ్రీరంగాపురమే వాడుకలో సారంగపురంగా మారింది. దైవాంశ సంభూతుడూ, అకలంక బ్రహ్మచారీ, రాజకీయ తాంత్రికుడూ, శివాజీ గురువూ అయిన సమర్థ రామదాసు తాను పర్యటించిన ఎన్నో ప్రదేశాలలో దేవాలయాలను నిర్మింపజేశాడు. వాటిలో నిజామాబాద్‌లో ఉన్న రామాలయం, శ్రీరంగాపురంలో ఉన్న హనుమదాలయం పేర్కొనదగినవి.

అతివృష్టి, అనావృష్టి— ఈ రెండూ ప్రమాదకరమైనవే. ఆ నాడు శ్రీరంగా పురం పరిసరాలలో అనావృష్టి ఏర్పడి పరిస్థితి దారుణంగా తయారయింది. ఇందూరును పరిపాలించే నవాబు ఇది చూచి బ్రాహ్మణులను కొందరిని పిలి పించి వర్షం కోసం పూజలు జరపవలసిం దిగా కోరాడు. 60 మంది బ్రాహ్మణులు పూజలు ప్రారంభించారు. రామదాసు ఆ ప్రాంతాలలో తిరుగుతూ అక్కడికి చేరుకున్నాడు. వారిని చూసి హర్షించి, రామదాసు ఆ బ్రాహ్మణుల్ని తన వెంట తీసుకొనిపోయి ఒక పెద్ద రాతిపై హనుమంతుని బొమ్మను బొగ్గుతో గీసి, దానిపై తను కప్పుకునే వస్త్రాన్ని కప్పివేశాడట.

బ్రాహ్మణులకు మహారుద్రాభిషేకం చెయ్యమని చెప్పాడు. రామదాసు తన శిష్యులైన కళ్యాణ్, ఉద్ధవ్‌లను అప్పటి ఏర్పాట్లను చూసుకోవడానికి నియమించాడు. రామదాసు చుట్టూ చేరి అభిషేకం ప్రారంభించారు. కొంది గంటల్లోనే, ఆకాశం మేఘావృతమై కుండపోతగా వర్షం కురిసింది. వారు కూర్చున్న చోట మాత్రం వర్షం పడలేదట. కొలది సేపట్లో చెరువులన్నీ నిండిపోయాయి. నదులన్నీ పొంగి పారసాగాయి. ఈలోగా రామదాసు రాతిపై బొగ్గుతో గీసిన బొమ్మ విగ్రహ మయింది. ఇంతటి మహత్తుతో వెలసిన ఈ చోట రామదాసు ఆలయాన్ని నిర్మింపజేశాడు. అదే నేటి శ్రీరంగాపురం హనుమదాలయం.

నిలువెత్తుకంటే పెద్దగా ఉన్న ఈ ఆంజనేయుని విగ్రహం వాల్మీకి రామాయణంలోని ప్రతాపాంజనేయు లను పోలి ఉంటుంది. అది మొదలు నేటికీ ఇచ్చట ప్రతి ఏడూ యజ్ఞం చేస్తూ ఉంటారు. ఈ సందర్భంలో సుదూర ప్రాంతాలనుండి వేలాది మంది భక్తులు వచ్చి ఉత్సవంలో పాల్గొంటారు.

ఈ ఆలయం ఊరికి దూరంగా ఎత్తైన ప్రదేశంమీద నిర్మించారు. చుట్టూ నిర్మించిన తోటమధ్య ఈ ఆలయం కనుల కింపుగా కనపడుతుంది. ఇచ్చట ప్రతి రోజూ అర్చనలు జరుగు తాయి. ఇచ్చటికి విచ్చేసిన యాత్రికులు దైవ దర్శనంతోపాటు ప్రశాంత వాతా వరణంలో ఎంతో హాయిని పొందుతారు. నిజామాబాద్ వెళ్లిన వారు తప్పకుండా ఈ ఆలయాన్ని దర్శిస్తారు. ★

రచన, ఫోటో:
**ఎ. పండరినాథ్**



సాష్టాంగం

చిత్రం—వి. బి. ఆచార్య (విజయపురి)

కుక్కేనుకుని మరో కారులో కాడిలాక్ వెంట పరుగు తీశాడు ఆ అపామీ.

* * *

జీవితంమీద ఆశ చావని వాడు కృష్ణమూర్తి. బ్రతుకుని ప్రేమించ గలిగిన మనోధైర్యం కలవాడు అతను. ఓడిపోయాననుకోలేదు అతను. తన ప్రయత్నం మానలేదు అతను, తన వారి కోసం.

అతి కష్టంమీద రాంబాబుని రెండు మూడు సార్లు ఏకాంతంలో కలుసుకో గలిగాడు.

ఎంత ఆలోచించి గింజుకున్నా రాంబాంబుకి కృష్ణమూర్తి ఎవరో అంతు చిక్కనే లేదు.

కృష్ణమూర్తికికూడా తాను ఎవరో నని అతనికి గుర్తు చేయవలసిన అవసరం కన్నా తన అవసరాలేమిటో గుర్తు చేయడమే కర్తవ్యమనిపించింది.

అది విన్న రాంబాబు అతని కెంతో మేలు చేశాడు.

"...స్టూడియోకి వెళ్లి చూడండి. నేను పంపానని చెప్పి చూడండి. ఏదైనా ఖాళీ ఉంటే దొరకవచ్చు" అని పసో సారిగా అప్పుడే కాల్చిన ఖరీదైన సిగరెట్టుని అంతకన్నా ఖరీదైన ఏష్ట్రేలో పడేసి పైకి లేచాడు.

ఆ స్టూడియో రాంబాబు స్వంతమే అయినా కాళ్లరిగేలా వాలుగయిదు సార్లు తిరిగితేనేగానీ, అయిదారు గంటల సేపు పడిగాపులు పడితేనేగాని కృష్ణమూర్తికి పని దొరకలేదు.

అక్కడ అతనికి ఒక పని అని ఏమీ లేదు. ఏ పనైనా అతను చేయాలి.

చివరికి పాపం! అలా కృష్ణమూర్తిని దారిద్ర్యం కొంచెం కనికరించింది.

అతని కుటుంబం ఇప్పుడు మునుపట్లా పస్తులు పడటం లేదు.

స్టూడియోలో పనిచేసే కార్మికులకి రాంబాబు కొన్ని గదులు కట్టి ఉంచాడు వాళ్ల కాపరాల కోసం. అందులోనే తల దాచుకుంటూంది కృష్ణమూర్తి కుటుంబం. వాటికి అద్దెల్ని రాంబాబు తన మనుషుల చేత ఖచ్చితంగా రాబట్టు కుంటూ ఉంటాడు. స్టూడియో ఆర్థి కంగా ప్రతి సంవత్సరమూ నష్టాన్నే కొని తెచ్చుకుంటూ ఉంటుంది లెఖ్ఖల్లో.

రాంబాబు మాత్రం రావణాసురుడి కున్న ఖరీదైన చేతులా సంపాదిస్తు న్నాడు. చేతికి అయిదు వేళ్లున్న కారణాన ఖరీదైన అయిదు వేలు పుచ్చుకుంటాడు ఆ చేతులతో, ఒక పిక్చరుకి.

కానీ అందులో వెలుగును చూసేని కొన్నే!

అంత ఖరీదైన నటన అతనిది.

అత నంటే బంగారు పండుతుంది థియేటర్లలో.

అతనంటే, నటిస్తూంటే ఏమకూడా శబ్దం చేయదు.

అంతా సైలెన్స్!

* * *

"సైలెన్స్!"

ఫ్లోరంతా నిశ్శబ్దమయింది.

కెమెరాలోంచి మాత్రం సన్నగా క్రీయమనే శబ్దం వినిపిస్తూంది.

పెచ్చు లూడిపోయిన గోడలతో, పెంకు లూడిపోయిన పైకప్పుతో దారిద్ర్యానికి ప్రతినిధిగా నిలబడి ఉన్న ఆ పెంకుటింటి వాకిట, రోషంమంచి తడబడుతూ, దైన్యంతో, వంగిపోయి, చిరిగిపోయిన లాల్చీతో, మాసికవేసిన ధోవతితో, మాసిన తలతో, గెడ్డంతో గుమ్మం దాటి వచ్చాడు ఆ మధ్యతరగతి కుటుంబీకుడు.

వణుకుతున్న చేతులెత్తి నమస్కరించాడు.వణుకుతున్న గొంతుకతో ప్రాథేయ పడుతున్నాడు.

అతని నటన— కాదు, అతను అక్కడున్న వాళ్ల అందరి గుండెల్ని పిండి నీటిని కళ్లద్వారా కక్కేన్తున్నాడు తన మాటలతో, చేతలతో.

అందరూ కళ్లు తుడుచుకుంటున్నారు.

ఆ చిత్రం విడుదలయిన తరవాత ప్రేక్షకులందరూ ఆ నటనని చూస్తూ కార్చిన కన్నీరే గనక ఏకధాటిగా కారి ఉంటే, ఒక కుంభవృష్టే సృష్టి అయి ఉండేది.

కానీ, రాంబాబు అలా నటిస్తూంటే ఆ ఫ్లోరులో ఉన్న ప్రతి ఒక్కరూ కళ్లనీరు కారుస్తున్నా, పైన డిమ్‌గా వెలుగుతున్న ఒక్కగానొక్క 'బేబీ' లైట్‌ని ఫోకస్ చేస్తున్న ఆ ఒక్క 'లైట్‌బాయ్' మాత్రం కంట తడి పెట్టలేదు.

పొడిగానే ఉండిపోయినాయి అతని నేత్రాలు. ★